# పడతులు -
# నడతలు!!

★



రచన; శ్రీ వేముల ప్రభాకరుడు

నేనెవరో ఆమెకు తెలుసు. ఆనాడు వారింటికి వస్తున్నానని తెలుసు. ఆమెకన్నా కాస్తోకూస్తో కాదూ చాలా పెద్దదాన్ననికూడా తెలుసు. ఆమెకు తెలియందల్లా ఒక్కటే! నాకూ గౌరవమియ్యాల్సి ఉంటుందని. నేనామెకన్నా అంతగా చదువుకున్న-దాని కాకపోయనా అతిథిని. పోయేసరికల్లా కనిసం లేచి కూర్చుంటె అన్నం పెట్టకున్నా పెట్టినంత హాయి, సంతోషము దక్కుతుంది. అదీ ఆమె చిన్నది కాబట్టి నాకన్నా పెద్దదయితే 'రా అమ్మా రా!' అంటే సరిపోయేది. కాని అదేమి జరగలేదు. నేను వారి ఇంట్లోకి కాదూ, భవంతిలో అడుగుపెట్టే సరికి హాయిగా కుర్చీలో కూర్చుని చూసీ చూడనట్టు చదువుకుంటుంది. అంత దానికే యెందుకు బాధ పడాలీ ఆమె నన్ను గమనించలేదేమో అనిపించింది. కాని నేను ఆమెగారి ఆహ్వానాన్నందుకొని వచ్చిన అతిథిని, సరిగ్గా ఫలానా టైముకు రమ్మనికూడా వ్రాసింది. ఆమెకు సమయపరిపాలన చేయనివారంటే గిట్టదట, ఇదీ ఆమె వ్రాసిందే. నేనూ అంకు గిట్టనివారి జాబితాలో యెందుకు చేరాలని కొంత ముందుగానే బయలుదేరాను యెందుకైనా మంచిదని మధ్యమధ్యలో ఆపే వారెందరో అందులో, నేను శాస్త్రులవారి గుర్రంలా పయనిస్తానని మావారో శుభ సమయాన బిరుదిచ్చారు కూడా. జరిగిందికూడా అంతే. మధ్యలో మా అత్తయ్య తాలూకు బందువుండి ఆపింది. అయినా అక్కడో అయిదు నిమిషాలు మాత్రమే ఉండి తొందరగా వెళ్తున్నందుకు క్షమాపణాలు చెప్పుకొని మరీ బయలుదేరెను. యెలాగైతేనేం ఆమె వ్రాసిన సమయానికే వారింట్లో అడుగుపెట్టాను. కాని ఆమె నాకదురు రాలేదు. యేదో పాపం పనయుం మరచిపోయుంటుందనుకొని సరిపెట్టుకుందామంటే మనసొప్పడం లేదు ఆమేకదా వ్రాసింది తనకు సమయపరిపాలన చేయనివారంటే గిట్టదని. పోనీ ఆమెకు వసారాలో నిలబడి అతిథులకు స్వాగతం చెప్పే అలవాటు లేదనో లేక చదువులో లీనమయి అసలు సంగతి మరచిపోయిందనో అనుకుందామంటే కనీసము నేను ఆమె గది ముందున్న పనిదాన్ని 'మీ అమ్మగారున్నారా?' అని అడిగినప్పుడైనా రాగూడదా? ఆమెకు నా మాటలు వినబడలేదేమో, నన్ను అనుమానానికసలు తావులేదు. కారణం ఆమె గదిలో తెరవెనుక కూర్చుని ఉంది. ఆమె కూర్చున్నదో పెద్ద హాల్లో యేదో ఓమూల అనుకుందామంటే కాదు. లోపలికి చొచ్చుకొని పోయాకయినా లేవకూడదా? యెవరో క్రొత్తవారొచ్చారనీ, లేవలేదు. బలవంతంగా పుస్తకం పేజీ మలిచి ప్రక్కకు పెట్టి నా వైపు చూసింది. ఆమెనంత పరధ్యానములో పడేసిన ఆ గ్రంథ రాజమేమైయుంటుందా అని నేనాత్రుతగా ఆమె ప్రక్కకు పెట్టిన పుస్తకమువైపు చూస్తున్నాను. అదేదో ఇంగ్లీషు పుస్తకములాగుంది. కాదుకాదూ ఆమె మలిచిన పేజీ విప్పుకొని అసలు సంగతి చెబుతుంది. అది తెలుగు నవల ఉట్టి నవలేకాదు డిటెక్టివ్ నవల. అసలివ్వాళ్లే పట్టి కవసాహిత్యపు పుస్తకాలైతేనేమి సెక్స్ పుస్తకాలైతేనేమి పైన అంటే రెండు కవరు పేజీల పైన చక్కగా (లోపలే భాషైనా ఉండనిగాక) దాని పేరు రచయిత పేరూ ఇంగ్లీషులో ముద్రిస్తారు. అదీ ఆలోచించి చేసిన పనే. ఎందుకంటారా ఇంట్లో కనీసము తెలుగు చదువుకున్నవారైనా అయిఉంటే వారీ కోటి నవలలు చదివి ఉండకపోవచ్చుకానీ వాటిని చదవడమేమంత ఆరోగ్యకరమైన అలవాటు మాత్రముకాదని

తెలుసుకొని ఉంటారు. మరి తమ పిల్లలిలాంటి నవలలు చదువుతున్నారంటే ఊరుకోరుకదా! అందులోనూ డిటెక్టివ్ నవలల పేర్లు తొందరగా పసికట్టొచ్చు. అట్ట పైన తెలుగులో అందంగా ముద్రించిన ఆ నవల పేరును తమ పెద్దల కంట బడనీయకుండా పైన యే భగవద్గీత కవరో తీసి తగిలించి చదువుకునేవారు మొన్నటిదాకా. కాని అందులో ఓ చిక్కుంది. పేజీకో హత్య జరిగే ఆ నవలల్లో పాఠకుడే హత్యా పరిశోధనలో పడిపోతాడో యెవరికి తెలుసు. యెవరికి తెలియకుండానే పైనున్న భగవద్గీత కవరు క్రింద పడిపోయి (యేభామిని చిత్రంలోనే) అసలు బండారం బయటపడిపోతుంది. ఈ ఇబ్బంది నుండి తమ ప్రియమైన పాఠకులను తప్పించడానికి ఆపదలోవున్న అపోలో యాత్రికులకు గ్రౌండ్ కంట్రోలర్లు సలహా ఇచ్చినట్టు ప్రచురణ కర్తలెవరో పైపై మెరుగులన్నీ ఇంగ్లీషులో పెట్టమన్నట్టున్నారు. వారాపని తక్షణం అమల్లోపెట్టి ప్రస్తుతపు డిటెక్టివ్ అండ్ సెక్స్ నవలా సాహిత్య పాఠక జనాన్ని వారి పెద్దల బారినుండి లేదా భగవద్గీత కవర్లలాంటి వారు కోసంపడే ప్రయాస నుండి కాపాడారు.

*   *   *   *

ఓహ్ నేను దారి తప్పినటున్నాను. ఆమెగాను అంటే ఆమె పేరు విమలలెండి ఇంతదాకా చెప్పనే లేదు. ఆ విమలగారు డిటెక్టివ్ నవల చదివి పరధ్యానములో పడితేనే కసురుకున్న నేను ఆ నవలనుచూస్తేనే మైమరచి ఇంతదాకా ఆలోచనల్లో పడిపోయాను. ఇప్పుడసలు సంగతికొద్దాము.

ఆమె నన్ను చూసి 'యేం అక్కయ్యా యెప్పుడొచ్చావు' అంది. అబ్బ యేం వినయం చెల్లెమ్మకనుగొని 'సరిగ్గా నీవు చెప్పిన సమయానికే వచ్చా' నన్నాను. ఆ మాటలే కొంత వ్యంగ్యంగా, కోపంగా, యెత్తిపొడుపుగా అంటే బాగుండేదేమోననిపించింది. కాని ఆమె నీకంటే చిన్నది కొంత ఓపికలేనట్లు ప్రవర్తించినంత మాత్రాన పెద్దదానివి నీవూ అలాగే ప్రవర్తిస్తావా' అని నా మనసు మందలించింది.

ఆమె తన బుజం మీదనున్న బుల్లికొంగును తీసి ఫేషుగ్గా విసురుకోసాగింది. నాకు మాత్రం మహా చెడ్డగా తోచింది. అవతలేమీ పెద్ద యెండలూ లేవు, లోపలేమీ వేడిగాలేదు. అయినా ఆ సుకుమారికి శీతల వాయువులు లేనిదే తోచదనుకుంటే అదేనా పద్ధతి. ముందర కూర్చున్నది మగవారుకాదుగా అని యెవరైనా అనొచ్చు కాని అపరిచితులైన ఆడవారి ముందు మాత్రం అదేం బాగుంటుంది. యేదో చాలా దగ్గరి స్నేహితురాండ్రిద్దరు కూర్చుండి ఉన్నారంటే అది వేరు సంగతి. మా కసలు స్నేహితమే లేదు.




బనియన్ల తయారీలలో
మాదొక ప్రత్యేకత.
అందుకే....
టిప్ టాప్ బనియన్లు
నాణ్యమునకు ప్రసిద్ధి చెందియున్నది.
*
ఎల్లప్పుడూ "టిప్ టాప్"
బనియన్లు కొని ధరించి ఆనందించండి.
: తయారించువారు :
Phone : 885
TIP TOP HOSIERY MFRS,
35/28, DHARAPURAM ROAD : TIRUPUR-4.

అందులోనూ నా వయసుకూ ఆమె వయసుకూ యెంతో లేడా. ఆమెను నేనైవచ్చి కలుసుకోడం ఇదే మొదటి సారి. ఓసారి ఆమె భర్తతో కలిసొచ్చి యేదో పాత బంధుత్వం వారికీ మాకుందని చెబితే అది మావారు భలవంతం చేస్తే వచ్చాను కానీ నాకూ ఇక్కడికి రావాలని యేమంతా ఉబలాటంగా ఉండేదికాదు.

ఆమె అలాగే విసురుకొంటూ అంది 'అసలు నాకు ఫ్యాన్ లేందే ఏమీ తోచదు'.

'అలాగా' అన్నాను.

'ఈ ఆదివారాలు యెప్పుడూ ఇంతే గంటలకు గంటలు కరంటు ఉండి చావదు నాకేమో' అని ఆమేదో చెప్పుకుపోతుంది.

గోడ గడియారము అయిదు గంటలు కొట్టి మావారు ఆఫీసునుండి వచ్చే టైమును తెలియజేపింది. అంతలోనే ఆమె పనిదాన్ని పిలిచి 'కరంటొచ్చిందా' అని అడిగింది.

ఆమె వచ్చిందనడంలో 'తొందరగా వెళ్ళి ఆ ప్రక్కగదిలోవి ఫ్యాన్ తెచ్చి కాఫీలు పట్రా' అంది. ఆమె వెళ్ళి పోయింది. కొద్దిసేపట్లోనే ఫ్యాన్ తెచ్చి ఆదరాబాదరాలో మీట వెయ్యకుండానే వెళ్ళిపోయింది ఆమేమో. తను ఫ్యాన్ మీటాను. ఇటు కుడి ప్రక్కగా త్రిప్పండంది. నాకు నిజంగా చాల భాదనిపించింది. యెంతో కోపంకూడా వచ్చింది. ఆమె ఆ పని నాకు చెప్పినందుకుకాదు ఆ ఫ్యాన్ మీటాను అటునుండి ఇటు త్రిప్పండని ఆడవి మనిషికి చెప్పినట్టు చెప్పింది. తను తప్పా యెదుటివారంతా అప్రయోజకులేననుకుందో లేక పల్లెనుండి వచ్చిన వారు (మేము అంతదాకా పల్లెలోనే ఉండి ఆమధ్యనే బస్తీకి ట్రాన్సఫరవడంతో వచ్చాము) వట్టి ప్రబుద్ధులనుకుందో గాని నాకు మాత్రము ఇక ఒక్క నిమిషము ఉండ బుద్ధి కాలేదు. కాఫీలు రావడంతోనే పుచ్చుకొని 'ఇక వెళ్ళొస్తానమ్మా' అని లేచాను. 'యేం? అంత తొందర పనులేమున్నాయి. యేదైనా సినిమా ప్రోగ్రామా?' అందామె.

తొందర పనులంటే ఆమెకు సినిమా తప్ప మరేం తట్టనట్టుంది పాపం. మావారు ఆఫీసునుండి వచ్చి ఉంటారేమోనంటే బాగుండదనీ 'అదేం లేదు స్కూలు నుండి పిల్లలు వచ్చి యెంత గోల చేస్తున్నారో యేమో వెళ్ళాలి' అన్నాను.

'యేమక్కా మీకు పనిమనిషి లేదా?' అనడిగింది. అందులో 'అక్కా' అన్న పదాన్నెంత తీయగా పలికిందో ఆ మిగతా మాటల్ని కూడా అంతే హొతాదులో పలికింది. కాని నాకవి యెంత కటువుగా తోచాయో ఆమెకేం తెలుసు.

ఇంట్లో ఓ పనిమనిషి పని ఉన్నా లేకున్నా ఉంచుకోవడమే సభ్యతన్నట్లుగా మాటాడుతుందామె, 'నేను మాత్రం పిల్లల గురించి యేమీ పట్టించుకోను. అంతా పని మనుషులే చూసుకుంటారు.' అని అంది.

మళ్లీ మాట మార్చి 'నిజంగా మా వద్దున్నవారు ఒట్టి పని దొంగలండీ ఒక్కరూ తమ పనులను చక్కపెట్టి నిర్వర్తించడంలేదు' అంది. తల్లిగా తన పిల్లలగూర్చి నిర్వర్తించాల్సిన కర్తవ్యాన్ని విసర్జించిన ఆమె ఇతరుల కర్తవ్యాన్ని గురించి మాత్రం బహుపరాకుగా మాట్లాడుతున్నందుకు ఆమె నేమనాలో నాకు భోదపడలేదు.

చివరిసారిగా నన్ను సాగనంపుతూ 'మాకో మంచి పని మనిషిని చూడరూ' అంది.

ఆమాట ఇంకెవరూ యేస్థితిలో అన్నా నేనేమీ అనుకునేదాన్ని కాదనుకుంటాను కాని ఆమె అలా అడుగుతుంటే మాత్రం నాకు చె  కోపమొచ్చింది.

పైకిమాత్రం 'మంచిదని' బయటబడ్డాను.

దారి పొడుగునా ఆ అనుభవానికి కారకులైన మావారిపై యెలా విరుచుకు పడాలా అన్న ఆలోచనలోనే నడిచాను. కాని ఆయనకు మాత్రం యేం తెలుసు పాపం ఆమె ఇలాంటిదని.

